

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్ధిపేట




శనివారం 7 సెప్టెంబర్ 2024


# సాంకేతిక నైపుణ్యాన్ని... అందించేందుకు ప్రభుత్వం సిద్ధం

: జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ లు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ రంగంలోకి వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కృషి కల్ప ఫౌండేషన్ సీఈవో సీఎం పాటిల్ తో కలిసి అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రహర్ష, గండిపల్లి గ్రామానికి చెందిన ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృషి కల్ప ఫౌండేషన్ సహకారంతో అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రహర్ష, గండిపల్లి గ్రామానికి చెందిన ప్రసిద్ధ ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ రెండు ఎఫ్పిఓ లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించామని అన్నారు. ఎఫ్ పిఓ లను బలోపేతం చేసేందుకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. వాణిజ్య పంటలను ఆధునిక పద్ధతిలో పండించి అధిక దిగుబడులను సాధించాలని అన్నారు. రైతులకు కృషి కల్ప ఫౌండేషన్ రైతులు పండించిన పంటలకు నేరుగా ఎలా బిజినెస్ చేయాలో నేర్పిస్తుందనీ తెలిపారు. ఒక సంవత్సరం పాటు ఎఫ్ పిఓ లకు మరియు కొనుగోలు దారుల మధ్య అనుసంధానంగా పనిచేసి వ్యాపార మెలకువలు నేర్పిస్తుందని అన్నారు. ఇతర రాష్ట్రాలలో మార్కెటింగ్ లో విజయం సాధించిన ఎఫ్ పిఓ లను సందర్శించేందుకు విజ్ఞాన యాత్రలకు వెళ్లాలని అన్నారు. ఎఫ్ పిఓ లోని సీఈవోలు అగ్రి ప్రొడక్ట్స్ మార్కెటింగ్ బిజినెస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. హార్టికల్చర్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాలలో ఏ ఏ పంటలు వేశారు, ఎన్ని ఎకరాల్లో వేశారు, ఎప్పుడు పంట చేతికి వస్తుందని వివరాలను ఎఫ్ పిఓ లకు అందించాలని ఆయా పంటలు మరియు దిగుబడి అంచనాల మేరకు మార్కెటింగ్ కొరకు ప్రణాళికలు వేసేందుకు వీలవుతుందని అన్నారు. కృషి కల్ప ఫౌండేషన్ సీఈవో సీఎం పాటిల్ ఎఫ్ పీ ఓ లను వ్యవసాయ ఉత్పత్తులను సాధించేందుకు కృషి చేయడంతో పాటు ఎఫ్ పిఓ లు ప్రొడ్యూస్ చేసిన వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా కొనుగోలుదారులకు అమ్మితే అధిక లాభాలను పొందవచ్చని అన్నారు. ఉత్పత్తులు క్వాలిటీగా ఉంటే వినియోగదారులను విశేషంగా ఆకర్షిస్తాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నాణ్యమైన ఉత్పత్తులను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి జయదేవ్ ఆర్య, డిఆర్డిఏ ఏపీడీలు, నావార్డ్ డిడిఎం నిఖిల్ రెడ్డి, అక్కన్నపేట హార్టికల్చర్ ఆఫీసర్ కౌసల్య, ఏఈవోలు, ప్రహర్ష ప్రసిద్ధ ఎఫ్పిఓల చైర్మన్లు, డైరెక్టర్లు, సీఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే





నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలో ని జ్ఞానేశ్వర్ నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను శుక్రవారం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తాహెర్ మండల కాంగ్రెస్ నాయకులు వెంకట్ రామణ రెడ్డి దత్తు గౌడ్ రామ్ రెడ్డి జైపాల్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

## పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం...

మెదక్ జిల్లాలో. కొల్చారం మండలం పైతర గ్రామ పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






వివరాలు 2లో


# దేశంలో నంబర్ వన్‌గా మెదక్ నియోజకవర్గాన్ని తయారు చేయాలి

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకునేలా చూడాలి
- రెండుపడక గదుల ఇళ్లకేటాయింపును పునఃపరిశీలించి అర్హులకు అందేలా చూడాలి
- వికలాంగులకుఉపకరణాలు అందించాలి
- మెదక్ ప్రభుత్వ వైద్య కలశాల కోసం కృషి చేస్తా

– మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్దిదారులకు అందేలా అధికారులు చూడాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధిపై కో– ఆర్డినేషన్ మరియు మానిటరింగ్ సమావేశం (దిశ) సమావేశానికిఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సంబంధిత విద్య, వైద్యం వ్యవసాయం ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ సివిల్ సప్లై, హౌసింగ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంబంధిత శాఖల సమగ్ర సమాచారాన్ని ఆయా శాఖల అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగాకార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజా పయోగార్థం అమలుచేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని అన్నారు. యం.జి.యన్.ఆర్.ఈ.జి.యస్ పథకం ద్వారా జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణలు చేయాలన్నారు.జిల్లాలోఇప్పటి వరకు కేటాయించిన రెండు పడక గదులు అర్హులకు అందాయా సమీక్షించి అర్హులకు పట్టాలనుఅందించే పనులు చేపట్టాలన్నారు. నిర్మాణాలుపూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్న వాటిని అసలైన లబ్దిదారులకు అందించాలని సూచించారు.

రాజీవ్ఆరోగ్య శ్రీ వైద్య సేవలు రోగులకు అందించడంలో ప్రైవేటు ఆసుపత్రులు ఇబ్బందులకు గురి చేయకుండాచూడాలని, టి డయాగ్నోస్టిక్ కేంద్రాన్ని, ఆసుపత్రులలో అధికారులు తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లాలోడెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల్లోఅవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సదరం క్యాంప్ నిర్వహించాలని, సమాచారం పక్కగా ప్రజలకందించాలన్నారు.


వివరాలు 2లో

# దేశంలో నంబర్ వన్‌గా మెదక్ నియోజకవర్గాన్ని తయారు చేయాలి




**మొదటి పేజీ తరువాయి**

మెదక్ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వా నివేదిక అందించి కేంద్ర హెల్త్ సెక్రెట గారిని సంప్రదించి శక్తి వంచన మేరకు కృషి చేస్తారని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేని రఘునందన్ రావు తెలిపారు.

మెదక్ జిల్లా ఏర్పాటు అయిన తరువాత మొదటి దిశ మీటింగ్.. అని. 2013లో రామాలయం పక్కన ఉన్న %ంఎష్ట్రశీశీశ్రీ% బిల్డింగ్ 10 గదులు కూలగోట్టలని తీర్మానం చేసిన వాటిని వెంటనే చర్యలు తీసుకోవాలి. మెదక్ మున్సిపాలిటీలో శానిటేషన్ విషయంలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. సెయిల్ హెల్త్ కార్డు కోసం నర్సింగ్ మండలన్ని ఫైలాట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశాం..రైతుల సమస్యలు,ధరణి సమస్యలు క్షేత్రస్థాయిలోపరిష్కరించాలని సూచించారు. జాతీయ రహదారుల విషయంలో టెంపుల్ దగ్గర పది పిట్ల రోడ్ ఉన్నపుడు టెంపుల్ విషయంలో సానుకూలంగా వ్యవహరించాలన్నారు. మన ఊరు మన బడి కింద పూర్తయిన మనోహరబాద్ ,యవాపూర్ పాఠశాలలు క్షేత్రస్థాయిలో సందర్శిస్తానని చెప్పారు. మెదక్ మెడికల్ విషయంలో కాలేజి నివేదిక జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్ళిందనీరాష్ట్ర ప్రభుత్వం నుండి నివేదిక తీసుకొని త్వరలోనే కేంద్రం హెల్త్ సెక్రటరీ ని కలిసి వచ్చేలా చూస్తామని తెలిపారు. ఆగిపోయిన నాలుగు మెడికల్ కాలేజ్ లలో మెదక్ మెడికల్ కాలేజీ ఒకటి అన్నారు..అందులోమెదక్ మెడికల్ కాలేజి ఇన్ఫ్రా స్ట్రక్చర్, బిల్డింగ్ బాగుందనీ మెడికల్ కాలేజీ ఇవ్వాలని కేంద్రం దగ్గరికి వెళ్లి అప్పీల్ చేస్తామని ఎంపి తెలిపారు.. దివ్యాంగులకు సదరన్ క్యాంపులు ఏర్పాటు చేసి సర్టిఫికెట్ మంజూరు చేసి పరికరాలు మంజూరు చేయాలని చెప్పారు జిల్లాలో118 సబ్ సెంటర్లు ఉన్నాయి.పని ప్రారంభం కానివి 39 ఉన్నాయి.. మిగతావి ప్రాసెస్ లో ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ వివరించగా పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్ తుది రిపోర్ట్ ఇస్తే.మంత్రి దృష్టికి తీసుకుళ్ళి నిధులు తీసుకువస్తాం..అని చెప్పారు. మెదక్, నర్సాపూర్, మున్సిపాలిటీలో పబ్లిక్ టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి.జన అవసలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో మరుగుదొడ్లు కట్టాలి.. మండలానికి ఒక మరుగుదొడ్డి నిర్మించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.రెండు నేషనల్ హైవే లు కలిసే బోధన్ చౌరస్తా వద్ద 150 ఫీట్ల చౌరస్తా ను. 100 ఫీట్లు ఎందుకు తగ్గిస్తున్నారు.ఈ విషయంలో క్లారిటీ ఇవ్వాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ కూలీలు సరైన వేతనం రావడం లేదు..పిర్యాదులు వసుతున్నాయి.. ఈ విషయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు కొత్త రేషన్ దుకాణాలు విషయంలో కోర్టు కేసులు ఏమైనా ఉన్నాయా. అని సివిల్ సప్లై అధికారులు అడిగి తెలుసుకున్నారు.నర్సాపూర్ 500 ఇండ్లను 2 బిహెచ్కె. హౌసెస్ విషయంలోడ్రా తీసి లబ్ధిదారులకు కేటాయించాలని పేర్కొన్నారు.2014 నుండి 2024 వరకు 20 లక్షల వరకు మొక్కలు నాటారు... మొక్కలు నాటడంతోపాటు పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు .

మెదక్ స్టేడియం లో సింథటిక్ ట్రాక్.ఉంది ఇద్దరు కొచ్ లు ఉన్నారు.కోట్ల రూపాయలు ఖర్చు చేసి స్టేడియం కట్టారు అథ్లాటిక్ అకాడమి లేక ఇబ్బంది

పడుతున్నారని ఫుట్ బాల్ గ్రౌండ్ కోసం కృషి చేయాలిచెప్పారు.ఈ దిశా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశా కమిటీ లో పార్లమెంట్ సభ్యులు చర్చించిన అంశాలను సంబంధిత శాఖల ద్వారా సమావేశాలు నిర్వహించుకుని తగు ఆదేశాలు జారీ చేస్తూ నిర్దేశిత గడువు తేదీలోగా నివేదికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు విషయంలో ప్రభుత్వ అర్హతలను మేరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ధరణి భూ సమస్యలు అదనపు కలెక్టర్ రెవిన్యూ ద్వారా పరిక పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిడ్ల జ్యోతి కృష్ణ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ,అదికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

### ఆటపాటలతో అలరించిన విద్యార్థులు








జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో శు క్రవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను పాఠశాల యజమాన్యం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ గ్రాండ్ పేరెంట్స్ తో వేడుకల్లో పాల్గొన్నారు.సంతోషంగా సరదాగా గ్రాండ్ పేరెంట్స్ తో ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. గ్రాండ్ పేరెంట్స్ తో ఏర్పాటు చేసిన ఫ్రేమ్ ల వద్ద ఫోటోలు దిగుతూ సంబరపడ్డారు. కార్యక్రమంలో జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్, జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ కోఫౌండర్ స్మిత భోగరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డి.నాగమణి, ఉపాధ్యాయులు, , విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్,తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఐ రంగం భవిష్యత్తుకు పునాది

### రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:ఏ.ఐ రంగం భవిష్యత్తుకు పునాది అని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ మహానగరంలోని హెచ్ఐసిసి'లో నిర్వహించిన ఆల్ గ్లోబల్ సమ్మి ట్ 2024'లో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో వివిధ ఇండస్ట్రీ డెలిగేట్స్ రూపొందించిన ఏ.ఐ ఆవిష్కరణలను పరిశీలించారు.ఇండస్ట్రీస్ డెలిగేట్స్ ఆవిష్కరణలపై వివరించారు. రానున్న కాలంలో ఏఐ దే అగ్రస్థానం అన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు ఆర్.కె నాయుడు , పలు పరిశ్రమల డెలిగేట్స్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు యుడైస్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం, సందర్శించిన మండల విద్యాధికారి

కొల్చారం మేజర్ న్యూస్ బీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్చారంలో మండల్ లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు కళాశాల ప్రిన్సిపల్ లకు యుడైస్ పైన రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ గారు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల మౌలిక వసతులు, విద్యార్థుల సంఖ్య మరియు ఉపాధ్యాయుల సంఖ్య వివరాలను ఏ విధంగా నమోదు చేయాలి అనేది తెలియజేయడం జరిగింది. మండల విద్యాధికారి నీలకంఠం గారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన వివరాలను పొందుపరచాలని తెలియజేశారు, దీని ఆధారంగానే పాఠశాలలకు మౌలిక వసతులు మరియు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని దీని ఆధారంగానే ప్రతి జిల్లాలకు గ్రేడ్ పాయింట్స్ ఉంటాయని కాబట్టి ఆన్లైన్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అంతేకాకుండా ప్రధానోపాధ్యాయులందరూ నేషనల్ అచీవ్మెంట్ సర్వే పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, త్వరలోనే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష ఉంటుందని దానికి అనుగుణంగా విద్యార్థులకు బోధన చేయాలని ఈ పరీక్షలు 3వ, 6వ, 9వ తరగతి లకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారి నీరకంఠం ఎంఈఓ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మండల వనరుల సిబ్బంది పాల్గొన్నారు

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**మొదటి పేజీ తరువాయి**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి బీ జిల్లాలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారుశుక్రవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం పైత్ర గ్రామాల్లో సంబంధిత జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసి గ్రామ పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా గ్రామంలో దోమల నివారణకు చేపడుతున్న యాంటీ లార్వెల్ ఆపరేషన్లను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. .సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు.సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను రక్షించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయంతో వ్యవహరించాలన్నారు.ప్రజలు కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని మరియు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేవించకుండా తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధులు దరి చేరమని చెప్పారు. వాతావరణంలో మార్పు వలన అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి వాటిని అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉన్నదని

ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పేటలో కుమ్మర గల్లి సంగమేశ్వర ఆలయం ఆవరణలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కార్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదగా ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలు వాడి మన పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు మత సామరస్యానికి ప్రతీకగా వినాయక చవితి నిర్వహించుకుంటారని ప్రతి ఒక్కరూ వినాయక చవితి రోజు వినాయకుని పూజిస్తారన్నారు అందువల్ల ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టించాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ కౌన్సిలర్ రాజేష్ చౌహన్ సవిత హనుమంతు నాయకులు పండరి రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి నిత్య పూజలు నిర్వహించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి వినాయకులను శుక్రవారం కలెక్టర్ కార్యాలయం భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ రసాయన విగ్రహాలను చెరువులు, కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలిషితమవుతుందన్నారు. పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, అదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి హితమే పండగల పరమార్థం

## మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్ చెరు మేజర్ న్యూస్ : హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మూడు డివిజన్ల పరిధిలో 7500 వినాయక ప్రతిమలను ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, , వెంకటేష్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐ.టి.ఐ. పటాన్ చెరువులో 4వ దశ / వాక్ ఇన్ అడ్మిషన్ (2024-25/26) కొరకు ఉత్తర్వులు జారీ.

పటాన్ చెరు మేజర్ న్యూస్ : ఈ విద్యా సంవత్సరానికి ఐ.టి.ఐ లో అడ్మిషన్ కొరకు, నోటిఫికేషన్ జారిచేసినట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రన్సిపాల్ యన్ శ్రీ నివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25/26 అడ్మిషను దరఖాస్తులు ఆన్ లైన్ లో 05.09.2024 నుండి 20.09.2024 ఉదయం 11.00 వరకు అప్లై చేసుకునే అవకాశం ఉన్నట్లు ఆయన తెలియజేసారు. ఆసక్తి గలవారు వారి ఒరిజినల్ సరిటిఫికేట్లను (యస్.యస్.సి., కుల ధృవీకరణ, స్థానికత (లోకల్) స్టడీ తెలంగాణలో చదవి ఉంటే వారిని స్థానికులుగా పరిగణిస్తారు, మరియు యస్.యస్.సి మెమో, టి.సి, ఆధార్, ఆన్ లైన్ లో మీ ఫోటోతో సహా స్కాన్ చేసి అప్ లోడ్ చేయాలి. http://iti.telangana.gov.in అనే వెబ్సైట్ నందు, మీ మొబైల్ నంబర్ తో రిజిస్టర్ చేసుకొవాలి. వాక్ ఇన్ అడ్మిషన్ రిపోర్టింగ్ సమయం 11.09.2024 నుండి 20.09.2024 రోజు వరకు ఉదయం 11 గంటల లోపు ప్రభుత్వం / ప్రవేట్ ఐ.టి.ఐ లో వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాల్సి ఉంటుంది. ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఐ.టి.ఐ. పటాన్ చెరు, ప్రన్సిపాల్ యన్ శ్రీ నివాస్ రావు తెలిపారు.

# వరద బాధితులకు సహాయం అందించిన మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లో సంభవించిన వరదలకు మాజీ ప్రొటమ్ చైర్మన్ వి.భూపాల్ రెడ్డి తనవంతుగా సహాయ సహకారాలు అందించారు. వరద బాధితులను ఆదుకునే నిమిత్తం తనవంతుగా ఒక్క రాష్ట్రానికి లక్ష చొప్పున మొత్తం రూ.2 లక్షల చెక్కును అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు చేయూతనిచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుంది అని భూపాల్ రెడ్డి అన్నారు. వారి తో బి.అర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి గారు,బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్,జగన్నాథ్ రెడ్డి,బి.అర్.ఎస్.వి కోఆర్డినేటర్ తొంట కృష్ణ కాంత్,మైనారిటీ నాయకులు అజీముద్దీన్ ,గౌస్,విష్ణు వర్ధన్ రెడ్డి,మహేందర్ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గ మండల పరిధిలోని పంచాగామ గ్రామనికి సాయిలు కి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 60.000 వేయిల రూపాయలు మరియు మున్సిపల్ పట్టణానికి చెందిన నిజమోద్దీన్ కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులని పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల.సుధాకర్ రెడ్డి మున్నూరు కిషన్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ స్తంభం పై పడిన మూతబడిన పరిశ్రమ ప్రహరీ గోడ

### ప్రమాదం మాటున స్థానికుల రాకపోకలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామికవాడలోని ప్రధాన పరిశ్రమల పక్కనే విద్యుత్ స్తంభం పై వర్షాలకు బాగా తడిసిన ఓ మూతబడిన పరిశ్రమ ప్రహరీ గోడ పడింది. దీంతో ఎంద్రిచ్ పారిశ్రామిక వాడలో రాత్రి పగలు నిత్యం రాకపోకలు సాగించే కార్మికులు ఆ దారి గుండా వెళ్లేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారు. హై పవర్ లైన్స్ సప్లై ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు బాగా తడిసిన పరిశ్రమ ప్రహరీ గోడ శిథిలమై విద్యుత్ స్తంభాలపై పడిందని మున్సిపల్ విద్యుత్ శాఖ అధికారులు సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని స్థానికులు కార్మికులు కోరుతున్నారు





# తూప్రాన్‌లో శాంతి కమిటీ సమావేశం

## తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని అమర జ్యోతి ఫంక్షన్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా
లిడిఎస్పి వెంకట్ రెడ్డిలి మాట్లాడుతూ శాంతియుతంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వినాయక నిమజ్జనం మరియు వినాయక మండపాల తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోవాలని ఆ మండపనికి సంబంధించిన డ్రెస్ కోడ్ తీసుకోవాలని మరియు ఎలాంటి ఘటనలు జరగకుండా పూర్తి బాధ్యత వినాయక మండపాల నిర్వాహకులదే బాధ్యతని ఆయన పేర్కొన్నారు, లిసిఐ రంగా కృష్ణ మాట్లాడుతూలి ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు డిజె సౌండ్ గాని పర్మిషన్ లేదని, మరియు ఉదయం పూజ పూజ సమయంలో రాత్రి పూజా సమయంలో సౌండ్ వాడాలని మిగతా సమయంలో సౌండ్ వాడకూడదని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా గణేష్ ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా నిర్భంజనం నిర్వహించాలి మరియు ఒకే రోజు అందరూ తీసినట్లైతే ప్రజలకు ఇబ్బందులు కలవకుండా ఉంటాయని ఆయన తెలిపారు,
లిమున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణలి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి తమ మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై శివానందం, ఎంపీడీవో శేషాద్రి, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రఘువర్ధన్ , కౌన్సిలర్ పల్లెల రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, భగవాన్ రెడ్డి, నాయకులు కుమ్మరి రఘుపతి, నాగరాజుగౌడ్, దుర్గం నగేష్, గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# మిగులు పనులను వెంటనే పూర్తి చేయాలి

## మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలను శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పర్యటించడం జరిగింది.పర్యటనలో భాగంగా
కుషాల్ నగర్ లోని స్మశాన వాటికలో విద్యుత్ దీపాలు లేకపోవటం వలన చీకటితో ఇబ్బందిగా ఉందని కమిషనర్ కు దృష్టికి తీసుకురాగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యుత్ సర్వీస్ తీగలు చెట్ల పైన నుండి ఉండటం వలన కోతులు వాటిని తరచూ తొలగిస్తున్నాయని విద్యుత్ తీగలు కట్ అయినట్లు అయితే ఎవరికైనా ప్రమాదం జరుగుతుందని ఆయన దృష్టికి తీసుకురాగా సర్వీస్ వైర్ ని బయట వేలాడేలా ఉండకుండా అమర్చాలని అధికారులను ఆదేశించారు.స్మశాన వాటిక గేట్ ముందు మట్టి రోడ్డు వలన వర్షం పడినప్పుడు రావటానికి ఇబ్బందిగా ఉందని సీసీ బెడ్ వేయాలని విజ్ఞప్తి చేశారు. చనిపోయిన వారి అస్థికలు బద్రపరుచుటకు ఒక గదిని సైతం ని నిర్మించాలన్నారు. మూత్రశాలల మిగులు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్నానాలు చేసిన నీరు బయటకు పోవటానికి యు జి డి కనెక్షన్ సైతం ఇవ్వాలన్నారు. అనంతరం కోమటి చెరువు వద్ద నైట్ గార్డెన్ వద్ద యు జి డి సమస్యను వెటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ
కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కడవేర్గు రాజనర్సు ,కౌన్సిలర్ గ్యాదరి రవీందర్,అక్తర్ పటేల్ ,ప్రేరణ(డి ఈ), ఏ ఈ లు,సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.


# మట్టి విగ్రహాలు పంపిణీ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతినగర్ డివిజన్ బి.డి.ఎల్ కాలనీ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎం.ఎల్.ఏ గూడెం మహిపాల్ రెడ్డి ,కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని రక్షించడానికి కోసం వినాయక చవితి రోజున మట్టి వినాయకుని పూజ చేయాలని కోరారు. .అందరు మట్టి విగ్రహాలు వాడాలని కోరారు. అంతకుముందు బి.డి.ఎల్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన నూతన గణేష్ మండపాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే గారి సహకారం తో గణేష్ మండపం షెడ్ నిర్మాణం మరియు సివిల్ వర్క్ కొరకు కార్పొరేటర్ ,కాలనీ వాసుల నిధుల తో చేపేటడం జరిగింది.

# జాయింట్ సర్వే నిర్వహించాలని జర్నలిస్టుల వినతి





జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి న్యూ జర్నలిస్ట్ కాలనీ 181 సర్వే నెంబర్లో తరచూ మల్లంపేట గ్రామస్తులు దుండిగల్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో వచ్చి కాలనీలో గతంలో ఫీడర్ ఛానల్ తో పాటు కాలువ ఉండేదని భయభ్రాంతులకు గురి చేయడంపై జిన్నారం మండల జర్నలిస్టు సభ్యులు ఏకమై తాసిల్దార్ బిక్షపతికి వినతి పత్రాన్ని అందజేశారు.జిన్నారం, దుండిగల్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి సమస్యను పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో మండల జర్నలిస్టులు సత్యనారాయణ, శ్రీనివాస్, ఆనంద్ చారి, రమేష్, నాగేష్, చంద్రశేఖర్, భూషణం, మహేందర్ గౌడ్, సన్నీ రాజ్, శ్రీనివాస్, మహేష్ గౌడ్, గాలివీటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ పెద్ద చెరువు పై ప్రత్యేక పూజలు

## మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువులో నిండి అలుగు పారుతున్నాయి తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామి%శీ%డ్ల జ్యోతి కృష్ణ, మరియు పాలకవర్గం సభ్యులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, తదనంతరం గంగమ్మ తల్లికి చీరను సమర్పించడం. మరియు నీటిలో వదిలారు మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, మాట్లాడుతూ పెద్ద చెరువు అలుగు పారడం సంతోషంగా ఉందని చెరువు నిండడం వల్ల మత్స్యసంపద పెరగడమే కాకుండా సంవత్సరానికి రెండు పంటలు సమృద్ధిగా పండుతాయని.తూప్రాన్ ప్రజలకు ఎంతో ఆహ్లాదంగాకార%శీ%గా ఉంటుందని. పేర్కొనడం ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, నాయకులు కుమ్మరి రఘుపతి మరియు జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్ శాల్వలతోని సన్మానించారులి
కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమార్ నాగరాజు గౌడ్ , అనిల్ కుమార్, దుర్గం నాగేష్, అజార్, సమీర్ జింక మల్లేశం, ఊష్టబాయ్ దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, షరీఫ్ బాయ్, అప్సర్ శ్రీనివాస్ పూర ప్రముఖులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొనడం ,

# మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన కార్పొరేటర్ పుష్పం నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : ప్రతి ఏడాది లగే ఈ ఏడాది కూడా పర్యావరణాన్ని పరిరక్షించడానికీ జిహెచ్ఎంసి ద్వారా వినాయక చవితి నాడు పూజలు చేసుకోవడానికి పెద్ద ఎత్తున మట్టి గణపతి విగ్రహాలను(ఎకో ఫ్రెండ్లీ) స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో రామచంద్రపురం డివిజన్ సండే మార్కట్ వద్ద ఉన్న వార్డ్ కార్యాలయంలో జిహెచ్ఎంసి డిసి సురేష్,ఎఎంఓహెచ్ విజయ్ మోహన్,ఎస్ఎస్ వెంకటేశ్వర్లు,స్థానిక నాయకులతో కలిసి ఉచిత విగ్రహాల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అన్ని కాలనీ అధ్యక్షులకు కూడా వార్డ్ కార్యాలయంలో పంపిణి చేసి కాలనీ లో పంపిణి చేసుకోవాల్సినదిగా కోరిన కార్పొరేటర్.వారితో హబీబ్,పీటర్,ఐలాపూర్ ఐలేష్,ఎల్వర్తి మల్లేష్,ప్రమోద్ గౌడ్,రఫీ,నరేంద్ర బాబు,అరుణ్ సింగ్,వెంకటేశ్వర్లు,ప్రభాకర్ రెడ్డి,రమేష్ బాబు,ఉమా శంకర్,రాజి తదితరులు.

# తూప్రాన్‌లో మట్టి విగ్రహాల పంపిణీ

## పర్యావరణ రక్షణ ధ్యేయంగా మట్టి విగ్రహాలు ఏర్పాటు చేయాలి



తూప్రాన్ మేజర్ న్యూస్ : పర్యావరణాన్ని రక్షిద్దాం మట్టి విగ్రహాలని ఏర్పాటు చేద్దాం అనే సంకల్పంతో తూప్రాన్ మున్సిపల్ కు చెందిన మాజీ వార్డు సభ్యులు సూర్య మెడికల్ అధినేత బొడ్డు శ్రీహరి రమ్య దంపతులు గత 13 సంవత్సరాలుగా మట్టి విగ్రహాలను వినాయక చవితి రోజు ఉచితంగానే పంపిణీ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణాన్ని రక్షిద్దాం మట్టి వినాయకులను పూజిద్దాం అనే సంకల్పంతో సుమారు 1000 కి పైగా మట్టి విగ్రహాలను హైదరాబాదులో తయారు చేయించి వినాయక చవితి పర్వదినాన్న ఉదయం నుంచి ప్రతి ఇంటికి మట్టి విగ్రహం చేరేలా సూర్య మెడికల్ నందు ఉచిత విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సంవత్సరం కూడా ప్రజలు మట్టి విగ్రహాన్ని పూజించి పర్యావరణాన్ని రక్షించాలని బొడ్డు శ్రీహరి రమ్య పేర్కొన్నారు...

# ఉత్సవాల నిర్వహణకు పోలీసుల అనుమతి తప్పనిసరి

## కమిషనర్ ఆధ్వర్యంలో ఉత్సవ నిర్వాహకులతో సమావేశం పాల్గొన్న ఆయా శాఖల అధికారులు

### బొల్లారం సిఐ గంగాధర్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ గంగాధర్ సూచించారు. శుక్రవారం స్థానిక సూర్యదేవర ఫంక్షన్ హాల్ లో ఆయా వార్డుల, కాలనీల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక అవగాహన సదస్సును మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మంగతాయారు మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాల నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్లపై గుంతలు పూడ్చి వేయడం, మాధవానికుంట వద్ద నిమజ్జన ఘాట్ శుభ్రం, విద్యుత్ దీపాల ఏర్పాటు, క్రేన్ సదుపాయం ఇతర ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం సీఐ గంగాధర్ మాట్లాడుతూ... గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్ ద్వారా తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఏర్పాటుచేసిన మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్సవాలలో డీజే నిషేధమన్నారు. విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలో ఎలాంటి గొడవలు అలజడి లేకుండా క్రతువును పూర్తి చేయాలని కోరారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని నిర్వాహకులను సిఐ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎలక్ట్రికల్



ఏఈ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాల సందర్భంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతులు పొందిన వారికే ఈ సౌకర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన సమయంలో విద్యుత్ పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ఉత్సవాల నేపథ్యంలో వైద్య బృందం అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయికిరణ్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల కోసం దరఖాస్తును స్వీకరించిన ఎమ్మెల్యే

కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామంలో ఐఏఎస్ స్మిత సబర్వాల్ ఉన్న సమయంలో ఇచ్చినటువంటి మోడల్ కాలనీ మంజూరు చేయడం జరిగింది దివంగత నేత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి చే 74 మంది ఎస్సీ లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగింది సర్వే నంబర్ 10 మార్డి గ్రామపంచాయతీ సంబంధించినటువంటి 74 మంది 1999 సంవత్సరంలో గవర్నమెంట్ నుండి ఇల్లు లేని (ఎస్సీ) లకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరిగినది మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి మరియు ఐఏఎస్ స్మిత సబర్వాల్ మోడల్ కాలనీగా డిక్లేర్ చేయడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు పొజిషనల్ సర్టిఫికెట్ ఇచ్చినచో ఆ స్థలంలో 74 మంది ఎస్సీ లబ్ధిదారుల ఇల్లు నిర్మించుకోవడానికి ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాకు న్యాయం చేయాలని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి నీ కలిసి గ్రామస్తులు మరియు దళిత సోదరులు విన్నవించుకున్నారు దీనికిగాను ఎమ్మెల్యే డాక్టర్



పట్లోళ్ల.సంజీవరెడ్డి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా మీకు రావాల్సిన ఇంటి స్థలాలను ఇప్పిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది గ్రామస్తులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మర్డి గ్రామ దళిత సోదరులతో పాటు మార్డీ గ్రామానికి చెందిన ప్రజలు మరియు సీనియర్ నాయకులు సిడిసి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి సాయిలు తదితరులు పాల్గొన్నారు

# వియంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ







రామాయంపేట మేజర్ న్యూస్ : వియంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్ రెడ్డి,హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహాయం చేయడం తన అదృష్టమన్నారు.విద్యార్థులు బాగా కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నడవాలని తెలిపారు. ఒత్తిడి లేని చదువు నేర్చుకోవాలని మంచి మార్కులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పద్మారెడ్డి,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, తాజా మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి. గౌస్,ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్,చంద్రకాంత్, కుమారస్వామి,ఫాతిమా, భాను, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తర్వాత గురువే దైవం

## శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి
## పాఠశాలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులకు సన్మానం



జిన్నారం మేజర్ న్యూస్:మన సంస్కృతిలో తల్లిదండ్రుల తర్వాత గురువులనే దైవంగా భావిస్తామని శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల వ్యవస్థాపకుడు ఉదయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్ఞాన ప్రకాశానికి ప్రతీకగా, జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి శ్రీ వాగ్దేవి విద్య సంస్థలు,గ్లోరియస్, వ్యాస ఉపాధ్యాయులతో సంయుక్తంగా కలిసి చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది . అనంతరం విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రుల తర్వాత గురువులను దైవంగా భావిస్తామని తెలిపారు. గురువులు నవ సమాజ నిర్మాతలని కొనియాడారు.మంచి చెడులతో పాటు కొత్త విషయాలను నిరంతరం నేర్పిస్తూ నవ సమాజానికి కృషి చేసే మహనీయులు గురువులన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులను పాఠశాలల నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. చివరగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకుడు కె.హరికృష్ణ రెడ్డి,గ్లోరియస్ కరస్పాండెంట్ సింహాచలం, వశిష్ట కరస్పాండెంట్ లోకనాథం, బొల్లారం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ప్రభు కుమార్ , వివేకానంద కరస్పాండెంట్ కరుణ సాగర్ రెడ్డి,పాఠశాల ఇన్చార్జీలు సాగరిక, గిరిజా, పవిత్ర, రశ్మిత, స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, జర్నలిస్టులు కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహారెడ్డి, వినోద్, గాలివీటి రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# మాధవాని కుంట పరిశీలించిన కమిషనర్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవానికుంటను కమిషనర్ మంగతాయారు శుక్రవారం పరిశీలించారు. వినాయక ఉత్సవాల నేపథ్యంలో కుంటలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తొలగించేలా చర్యలు చేపట్టారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ సూచించారు. కుంట వద్ద విద్యుత్ దీపాలు, క్రేన్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ కిష్టయ్య, పారిశుద్ధ్య కార్మికులు స్థానికులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా క్యాన్సర్ మహమ్మారిని జయిద్దాం: మంత్రి సీతక్క




హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవేర్‌నెస్ రన్ "క్యాంబియంట్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్–2024"" కోసం తెలంగాణ ప్రభుత్వం స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క మరియు ప్రముఖ హాస్యనటుడు %వీతీ% అలీ శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని హోటల్ దస్‌పాల్‌లో జరిగిన కార్యక్రమంలో %ు%- షర్ట్ మరియు ఫినిషర్స్ మెడల్‌ను ప్రారంభించారు. డా చిన్నబాబు సుంకవల్లి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ అధ్యక్షులు డా. డాక్టర్ పవన్ గోరుకంటి, యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్, రమేష్ కాజా, %ాజూజ% సెక్రటరీ జనరల్‌బీ ప్రశాంత్ నందేళ్ల, %న్ూజూా% (హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్) అధ్యక్షుడుబీ కృపాకర్ రెడ్డి, రేస్ డైరెక్టర్‌బీ డాక్టర్ ప్రమీలా రాణి సుంకవల్లిబీ క్యాంబియంట్ డెవలపర్స్ నుండి యోగేంద్రనాథ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అజయ్ మిశ్రా, ఫౌండర్ ట్రస్టీ మరియు మాజీ సీనియర్ పోలీసు అధికారి శ్రీ సుజాత రావు లాంచ్‌కు హాజరయ్యారు.ఫిజికల్ మరియు వర్చువల్ మోడ్‌ల ద్వారా 130 దేశాల నుండి 1 లక్ష మందికి పైగా పాల్గొనే ఈ రన్ అక్టోబర్ 6న గచ్చిబౌలిలో జరగనుంది. పేద ప్రజలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అమలు చేయడానికి నిధులను సేకరించేందుకు రన్ ప్లాన్ చేయబడింది. ప్రారంభించిన వెంటనే ప్రసంగించిన శ్రీమతి సీతక్క, వైద్యులు ఏదో ఒక వ్యాధికి చికిత్స చేయగలరని, అయితే మిస్టర్ అలీ వంటి హాస్యనటులు తన హాస్యంతో అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయగలరని అన్నారు. డాక్టర్ చినబాబు, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, తన పేరు 'చిన్న' (తెలుగులో చిన్నా) అయినప్పటికీ, అతను చాలా 'పెద్ద' మరియు 'గొప్ప' పనులు చేస్తున్నాడు అన్నారు.

## మనం చేసిన బొమ్మలనే...



మనం ఇంట్లో మట్టితో చేసిన వినాయక బొమ్మలనే పూజించుకోవడం సంప్రదాయమని, పర్యావరణానికి మేలు అని సందేశమిస్తూ స్పింగ్‌డేల్స్ స్కూల్ విద్యార్థిని పి.భార్గవి(9వ తరగతి, సికింద్రాబాద్)తయారుచేసిన మట్టిప్రతిమను ప్రదర్శిం చింది. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్





హెచ్ఎండిఏ ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీలో భాగంగా హెచ్ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు చేతుల మీదుగా హైకోర్టు జస్టిస్ వినోద్ కుమార్ కు విగ్రహాన్ని అందజేశారు. అదేవిధంగా హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ విభాగానికి హెచ్ఎండిఏ బార్ కౌన్సిలింగ్ మాధవి చేతుల మీదుగా విగ్రహాలు అందజేశారు.(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)



ఆల్వాల్ సర్కిల్,134, ఆల్వాల్ డివిజన్ లోగాలా వార్డు కార్యాలయం లో శు క్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా వినాయక చతుర్థి నవరాత్రోత్సవాల్లో రసాయణాలు, పాస్ట పారీస్ తో తయారైన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయారాదనీ, వాటివల్ల చెరువులు కలుషితం అవుతాయని, అదే మట్టి తో చేసిన వినాయక ప్రతిమల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని, పర్యావరణం కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో బి. ఆర్ ఎస్ నాయకులు, వార్డ్ సభ్యులు, స్థానిక ప్రజలు పాం ల్గొన్నారు.

## రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్‌ను నిర్వహించిన నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాబోవు గణేష్ పండుగ,మిలాద్ ఉన్ నబీ పండుగల నేపథ్యంలో గురువారం సాయంత్రం నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ ఆధ్వర్యంలో తన కార్యాలయంలో జోన్‌కు చెందిన రౌడీషీటర్లకు (హిస్టరీ షీటర్స్‌కు) ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రౌడీషీటర్లు ప్రజలతో మమేకంకావాలి తప్పా,ఘర్షణలకు,ఉద్రేకాన్ని,ప్రతీకారంకు పాల్పడి గొడవలకు దిగితే సహించేదిలేదని,ఏవరైనా సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన,మతకలహాలకు పాల్పడిన ఆలాంటివారిమీద కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. రౌడీషీటర్లు తమ సత్ ప్రవర్తనను మార్చుకుని,సమాజంలో మంచి పేరును సంపాదించేదిశగా పయనించాలని,అందుకు కుటుంబ సభ్యులుకూడా తమ వారిని మంచి మార్గంలోకి పయనించేవిధంగా తగిన శ్రద్ద తీసుకోవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ సమావేశంలో జోన్ అదనపు డి.సి.పి.,అన్ని డివిజన్ల ఏ.సి.పి.లు,జోన్ ఇన్‌స్పెక్టర్లు,107 మంది రౌడీషీటర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే ప్రతిష్టించండి- బి.జె.పి.నేత కె.పవన్‌కుమార్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ఃవినాయక చవితి పండుగ రోజున ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడినే తమ ఇళ్ళల్లో ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణను కాపాడాలని బి.జె.పి.నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన నాంపల్లి నియోజకవర్గంలో పలు మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేశారు.

## టీచర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటీచర్స్ డేను పురస్కరించుకుని గురువారం ఉర్దు అకాడమీలోని జామియా తుల్ మోమినాత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల టీచర్లకు ప్రత్యేకంగా టీచర్స్ డే శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు స్టోర్లను ప్రారంభించి తన అడుగుజాడలను విస్తరించిన బిర్లా ఓపస్,




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశం లోని ప్రముఖ పెయింట్ బ్రాండ్‌లలో ఒకటిగా అవతరించేందుకు సిద్ధంగా ఉన్న బిర్లా ఓపస్ ఇప్పుడు దేశవ్యాప్తంగా 50 కి పైగా ఫ్రాంఛైజ్ స్టోర్‌లను ప్రారంభించడం ద్వారా తన స్టోర్ నెట్‌వర్క్‌ను విస్తరించింది. తన స్టోర్ల ద్వారా 145కి పైగా ఉత్పత్తులు, 1,200కు పైగా ఎస్‌కేయుల ఆధారిత పెయింట్‌లు,ఎనామెల్స్, ఉడ్ ఫినిషింగ్ లు, వాల్‌పేపర్‌లతో 2,300 కన్నా ఎక్కువ టింటబుల్ కలర్ ఎంపికలతో విస్తృతమైన ఉత్పత్తుల శ్రేణిని అందిస్తుంది. తన ప్రారంభ ఫ్రాంచైజీ స్టోర్‌ల విజయాన్ని అనుసరించి , బిర్లా ఓపస్ హైదరాబాద్‌లో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించడం ద్వారా తన ఉనికిని విస్తరించింది. ఈ దుకాణాలు అన్ని బిర్లా ఓపస్ ఉత్పత్తులను అందించే సమగ్ర కేంద్రాలుగా పనిచేస్తాయి. ఈ ప్రాంతానికి ఉన్న గొప్ప వారసత్వం, సాంస్కృతిక చైతన్యాన్ని వేడుకగా జరుపుకునే విస్తృత శ్రేణి షేడ్స్‌ను అందిస్తాయి.వినియోగదారుని సంతృప్తిపై దృష్టి కేంద్రీకరించి, దుకాణాలు డైనమిక్ షాపింగ్ అనుభవాన్ని అందిస్తాయి. వినియోగదారులు తమకు ఆదర్శమైన రంగులు, ఉత్పత్తులను కనుగొనేందుకు సహాయపడేందుకు టెక్చర్ డిస్‌ప్లేలు, షేడ్ డెక్‌లు మరియు నిపుణుల సంప్రదింపులు అందుబాటులో ఉంటాయి. బిర్లా ఓపస్ తమ కొత్త స్టోర్‌లను అన్వేషించడానికి మిమ్మల్ని ఆహ్వానిస్తోంది. ఇక్కడ ప్రతి బ్రష్‌స్ట్రోక్ ఒక ప్రత్యేకమైన కథను చెబుతుంది.రంగు ఎంపిక, ప్రీమియం–నాణ్యత ఉత్పత్తులు మీ దృష్టికి జీవం పోసే అత్యాధునిక పరిష్కారాలపై నిపుణుల మార్గదర్శకత్వాన్ని పొందవచ్చు. స్టోర్ బిర్లా ఓపస్ అల్ సఫా గ్రూప్‌కు చెందిన మహ్మద్ తబ్రుద్దీన్ మాట్లాడుతూ,"హైదరాబాద్‌లో మా కొత్త స్టోర్‌ను ప్రారంభించడం ద్వారా బిర్లా ఓపస్ కుటుంబంలో చేరడం నాకు చాలా ఆనందంగా ఉంది. నగరానికి సంబంధించి శక్తివంతమైన శక్తి, వృద్ధి చెందుతున్న డిజైన్ సంస్కృతి మా పెయింట్‌లు, డెకర్ సొల్యూషన్‌లకు ఇది అనువైన ప్రదేశం. అద్భుతమైన రవాణా కనెక్టివిటీతో హఫీజ్ బాబా నగర్‌లోని ఇస్మత్ నగర్‌లోని అభివృద్ధి చెందుతున్న నివాస ప్రాంతంలో ఉన్న మా స్టోర్ స్థానిక నివాసులకు మా విస్తృతమైన ఉత్పత్తి శ్రేణిని అన్వేషించేందుకు చక్కని, ఆహ్వానించదగిన స్థలాన్ని అందిస్తుందని వివరించారు. స్టోర్ బిర్లా ఓపస్ అపెక్స్ బిల్డింగ్ సొల్యూషన్స్‌కు చెందిన నకుల్ వ్యాస్ మాట్లాడుతూ, బిర్లా ఓపస్ పెయింట్ గ్యాలరీతో కలిసి పనిచేయడం నాకు ఒక కల లాంటిది. ఈ సహకారం నా కలను నిజం చేసింది. నేను బ్రాండ్‌ను ప్రేమిస్తున్నాను. వారి అత్యాధునిక ఉత్పత్తులు, ప్రత్యేకించి పెయింట్ వ్యర్థాలను తగ్గించేందుకు యాంటీ–స్పాటర్ టెక్నిక్‌ని కలుపుకుని, ఏఐ వినియోగంతో పాటు అద్భుతమైన కవరేజీని నిర్ధారిస్తుంది. ఈ భాగస్వామ్యం అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం మాకు ఉందని ధీమా వ్యక్తం చేశారు.

## పాటల తోటలో వెల్లవిరిసిన సిరి మల్లి మన వడ్డేపల్లి



ముషీరాబాద్ మజర్ న్యూస్ :ప్రముఖ కవి రచయిత లలిత గీతాల పరిశోధకుడు సినీ గీత రచయిత దర్శకుడు వడ్డేపల్లి కృష్ణ గారి మరణం తెలుగు సాహిత్యానికి సినీ రంగానికి తీరనిలోటని ప్రముఖ కవి చౌడూరు నరసింహారావు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.సిరిసిల్ల లో ఒక చేనేత కుటుంబంలో జన్మించిన వడ్డేపల్లి వందలాదిగా లలిత గీతాలను సినీ గీతాలను రచించారని తానా వంటి అంతర్జాతీయ సంస్థలకు ప్రార్థన గీతాలను రచించిన ప్రతిభావంతులని లలిత గీతాల ప్రామాణిక పరిశోధకుడిగా అనేక దూరదర్శన్ డాక్యుమెంటరీలకు రూపకర్తగా బహు గ్రంథాలచయితగా ఎన్నో ఆడియో ఆల్బమ్ల రూపశిల్పిగా సంగీత నృత్య రూపకాలను రూపొందించిన రూపకర్తగా బహువిధ నాటకాల రచయితగా బహుముఖీనమైన కోణాలలో తమ రచన నైపుణ్యాలను ప్రతిభాపాటవాలను చూపిన ప్రతిభావంతుల్ని విభిన్న రీతులలో సాహిత్య సేవలు చేసిన సాహితీ సేవకుడని చౌడూరి నరసింహారావు వడ్డేపల్లిని వారి సేవలను ప్రస్తావిస్తూ కొనియాడారు.గత సంవత్సరం విజయవాడలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు వడ్డేపల్లి వారితో కలిసి పాల్గొన్నానని ఆ జ్ఞాపకాన్ని చౌడూరి గుర్తు చేసుకున్నారు. ఆ సంద ర్భంలో వారితో చేసిన ప్రయాణంలో వారి నుండి అనేక విషయాలను తెలుసుకున్నానని, ముఖ్యంగా లలిత గీతాల పరిశోధనల విషయాన్ని ఎంతో చక్కగా వివరించారని, వారితో చర్చించిన అనేక అంశాలు వ్యక్తిగతంగా తనకు ఎంతో ఉపయోగపడ్డాయని వారి తోటి జ్ఞాపకాలను నివరేసుకున్నారు ముఖ్యంగా మితభాషి, మృదు స్వభావి, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనమైన వ్యక్తిత్వం కలిగిన మిత్రులు వడ్డేపల్లి కృష్ణ గారి మరణం తన మనసును కలచివేసిందని, ఇటీవల జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్న వడ్డేపల్లి వారి సంతోషాన్ని ఆయన ముఖంలో చూసి ఎంతో ఆనందించాలని కానీ ఆ సంతోషం ఇంత తొందరగా దూరం అవుతుందని అనుకోలేదని చౌడూరి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వడ్డేపల్లి కృష్ణ గారి ఆత్మకు ఆ పరాత్పరుడు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ చౌడూరి నరసింహారావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణంను పరిరక్షిద్దాం : ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వినాయకచవితి పర్వదినంను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల ప్రతిమలను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని కోరారు. కొన్ని సంవత్సారాలుగా మట్టి వినాయకుల పంపిణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల సంతోషంగా ఉంది అని అన్నారు. మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. అదేవిధంగా చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా సూచించారు. అదేవిధంగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్ ,సైదేశ్వర్, విద్యాసాగర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు అమ్మి కన్నీళ్లు పెట్టిస్తున్న టాటా నిక్సన్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలి

- టాటా కార్ల కంపెనీ పై డిసీఐసీ ఫోరం ఆగ్రహం
- డిసీఐసీ సమన్లకు ముఖం చాటేసిన సంస్థ
- వినియోగదారుని పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా నిర్ధారణ
- టాటా పై చర్యలకు కేంద్రానికి సిఫారసు
- ఫోరం సమన్లకు స్పందించని టాటా
- లైసెన్సు రద్దు చేయాలి నెక్స్ అండ్ ఇవి వాహన అమ్మకాలను ఆపాలి
- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లక్షల రూపాయలు వెచ్చించి టాటా నిక్సన్( లార్డ్ రేంజ్) ఎలక్ట్రిక్ కారుకొని, గత తొమ్మిది నెలలుగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని యజమాని రంగా పవన్ తెలిపారు. ఈ సమస్యలను కంపెనీ, డీలర్ కు తెలిపిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య ,ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన మాట్లాడారు. గత నవంబర్లో కర్మాన్ ఘాట్ షోరూమ్ లో డీలర్ రాజు ద్వారా టాటా నిక్సన్ ఎలక్ట్రిక్ కారు కొన్నానని తెలిపారు. ఆనాటి నుంచి కారులో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. డీలర్ కు విషయం చెబితే ఈవి కొత్త టెక్నాలజీ అని, అన్ని సెట్ అవుతాయని చెప్పుకుంటూ వచ్చారన్నారు. ఈ తొమ్మిది నెలల్లో దాదాపు 20 మార్లు సర్వీస్ కోసం వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ లెక్క ప్రకారం 15,500 కిలోమీటర్లు కాని ,12 నెలల వ్యవధిలో కానీ కేవలం మూడు సర్వీసులు మాత్రమే జరగాలి ,కానీ అంతకుమించి జరపాల్సి వచ్చిందని తెలిపారు. జూన్ లో 60 కిలోమీటర్ల వేగంతో వెళుతుండగా నడిరోడ్డుపై బ్రేక్ ఫెయిల్ అయిందని గుర్తు చేశారు. డిసెంబర్ లో దేవుని దర్శనం కోసం ప్రకాశం జిల్లా వెళుతుండగా బ్రేక్ ఫెయిల్ తో యాక్సిడెంట్ కు గురైందని తెలిపారు .దీంతో తమ కుటుంబం మొత్తం దాదాపు 8 గంటలు జడ్చర్ల సమీపంలో నడిరోడ్డుపై ఉండాల్సిన దీనస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. సరిపడా పార్ట్స్ లేవంటూ 45 రోజులు కారును తమ సర్వీస్ సెంటర్ లో ఉంచుకొని తమను మనోవేదనకు గురి చేశారని వెల్లడించారు. జరుగుతున్న నిర్లక్ష్యంపై మెయిల్ ద్వారా కంపెనీకి తెలుపుతుంటే తమ మెయిల్ ను బ్లాక్ లో పెట్టారని వాపోయారు. ఈ నిర్లక్ష్యంపై తాము ఏప్రిల్ నెలలో హైదరాబాదు జిల్లా డి సి ఐ సి (డిస్టిక్ కన్జ్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్) ను సంప్రదిస్తే , వారికి తప్పుడు సమాచారం ఇచ్చి తప్పించుకు తిరుగుతున్నారని ధ్వజమెత్తారు. కనుక కంపెనీ వినియోగదారుల పట్ల జరుపుతున్న మోసంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. పర్యావరణ హితం కోసం ఎలక్ట్రానిక్ వాహనం కొంటే, టాటా కంపెనీ తీరని మోసానికి పాల్పడటం తగదని చెప్పారు. కంపెనీ ఇలానే ప్రవర్తిస్తే భవిష్యత్తులో యువత ఎలక్ట్రానిక్ వాహనాలు కొనాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఇది పర్యావరణానికి ముప్పును తలపెట్టే అవకాశం ఉన్నందున ఎలక్ట్రిక్ వాహనాలపై నమ్మకం కలగాలంటే టాటా కంపెనీ నిజాయితీగా వ్యవహరించాలని ఈపీడీసీ అధ్యక్షులు రంగయ్య స్పష్టం చేశారు. టాటా కంపెనీ మోసాలపై కేంద్రం దృష్టి సారించి కంపెనీ లైసెన్సు రద్దు చేసి, నెక్సన్ ఈ వెర్షన్ కార్లను కంపెనీ తిరిగి వెనక్కి తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలక్ట్రానిక్ కారు కొని మోసపోయిన బాధితునికి టాటా కంపెనీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిషన్లో వినాయక చవితి పర్వదినం సందర్భంగా బస్తీ నాయకులతో కలిసి మట్టి వినాయకులను మాధవరం రోజా దేవి రంగారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి రంగారావు మాట్లాడుతూ వినాయక చవితి అంటే ప్రకృతితో మమేకమయ్యే పండుగ అని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణ కాలుష్య నివారణకు దోహద పడుతుంది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, యాదయ్య, , ఆంజనేయులు, సతీష్, బాబు, రాము, విజయలక్ష్మి, మాధవి రెడ్డి, లక్ష్మీకాంతమ్మ,, భారతమ్మ,, అనిత, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10న చాకలి ఐలమ్మ కూచిపూడి నృత్యరూపకం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ వీర వనిత చాకలి ఐలమ్మ జీవితం తొలిసారి కూచిపూడి నృత్య రూపకంలో వేదిక పైకి రానున్నది! తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు రవీంద్రభారతిలో ప్రముఖ నాట్య గురువు, కళాతపస్వి, సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ డా. అలేఖ్య పుంజాల బృందం ప్రదర్శించనున్నారు. ఆధునిక సామాజిక పరిణామానికి, భూపోరాటానికి నాంది పలికిన మహిళ చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని, ఐలమ్మ పాత్రను తానే పోషిస్తున్నట్లు డా. అలేఖ్య పుంజాల తెలిపారు. ఇవాళ అకాల మృతి చెందిన సినీ గేయ రచయిత డా. వడ్డేపల్లి కృష్ణ ఈ నృత్య రూపకాన్ని రచించగా వి. బి.ఎస్.మురళి బృందం సంగీతం అందించారు. తన ఆలోచన అని, తానే నృత్య దర్శకత్వం అందించి ప్రధాన ఐలమ్మ పాత్రను పోషించనున్నట్లు డా. అలేఖ్య పుంజాల చెప్పారు. ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ జయంతి ప్రతియేటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని ఆమె వివరించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ప్రదర్శించే ఈ నృత్య రూపకాన్ని తిలకించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరు కానున్నట్లు ఆమె వివరించారు. సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక తాము సమర్పిస్తున్న తొలి ప్రదర్శన అని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన వీర నారీమణి చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను తొలిసారిగా శాస్త్రీయ సాంప్రదాయ కూచిపూడి నృత్య రూపంలో ప్రదర్శిస్తున్నట్లు అలేఖ్య పుంజాల వివరించారు. పెద్ద ఎత్తున కళాప్రియులు హాజరై చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను తిలకించి నివాళులు అర్పించాలని, ఉచిత ప్రవేశం అని అలేఖ్య పుంజాల ఆహుతులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## మణికొండ కొ ఐపిఎల్ శ్రీచైతన్యలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





హైదరాబాద్, మేజర్న్యూస్: మణికొండ కొ ఐపిఎల్ శ్రీచైతన్య పాఠశాలలో టీచర్స్ డే, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యా వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ, విద్యార్థుల సమక్షంలో జరిగిన వేడకలను ప్రిన్సిపాల్ తేజస్విని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థి అభ్యున్నతికై నిరంతరం శ్రమిస్తూ త్యాగ గుణానికి నిదర్శనంగా నిలుస్తారని, అటువంటి గురువును గౌరవించి వారి నుంచి జ్ఞానాన్ని పొంది విద్యార్థులు ఉత్తమ పౌరులుగా సమాజంలో నిలవాలని ఆకాంక్షించారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈసందర్భంగా అధ్యాపకుల ఘనతను కొనియాడారు. ఈకార్యక్రమంలో జోనల్ డీన్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ తేజస్విని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్లో నిమ్మజనానికి నీటి కోలన్ లు ఏర్పాటు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనం కోసం నీటి కోలాన్ ఏర్పాటు చేస్తున్నట్టు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు అపార్ట్మెంట్లు ఇతరులు ఏర్పాటు చేస్తున్న వినాయకులను ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతారని గమనించి డివిజన్ పరిధిలోని హుడా భారతి కాలనీలో వినాయక నిమజ్జనం కోసం నీటి కోలాన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జనం చేసేవారు నీటి కోలాన్ ను వినియోగించుకోవాలని కోరారు. 6 అడుగుల వరకు వినాయకుల నిమజ్జనం చేయవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయకులను పూజిద్దామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. జిహెచ్ఎంసి ద్వారా పంపిణీ చేస్తున్న మట్టి వినాయకులను కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకొని పూజించాలని కోరారు. దానివల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి కాలనీలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . నవరాత్రులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పూజించాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నట్లు జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. లింగోజిగూడ డివిజన్ వార్డు కార్యాలయంలో సుమారు 12 వందల మట్టి వినాయకులను శుక్రవారం పంపిణీ చేసినట్లు ధర్పల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,సుధీర్ రెడ్డి, కరుణ్ కుమార్, నరేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వద్ద పెరిగిన వరద ఉధృతి


- నిండుకుండలా వనదుర్గా ప్రాజెక్టు
- ఐదు రోజులుగా రాజగోపురంలోనే పూజలు





పాపన్నపేట మేజర్ న్యూస్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సింగూరు జలాశయం పూర్తిగా నిండడంతో అధికారులు రెండు గేట్లను ఎత్తి 19 వేల క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. దీంతో ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం ముందుర ఉన్న బ్రిడ్జి పై నుండి భారీగా వరద పారుతుంది. వనదుర్గ ఘనపురం ప్రాజెక్టు నిండుకుండలా మారింది. గత ఐదు రోజుల నుండి వరద తగ్గుముఖం పట్టకపోవడంతో ఆలయాన్ని తత్కాలికంగా మూసివేసిన దేవాదాయశాఖ అధికారులు రాజగోపురంలోనే ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహిస్తూ భక్తులకు దర్శనం కల్పిస్తున్నరు. ప్రాజెక్టు దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా ప్రజలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుక్రవారం రోజున వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలంతా కుటుంబసమేతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. సకల కార్యాలకు ప్రథమ పూజ చేసేది.. పూజించేది విగ్నేశ్వరున్నే అని చెప్పారు. విగ్నేశ్వరుని అనుగ్రహముతో విఘ్నాలు తొలిగి అన్నింటా శుభం చేకూరాలని ఆకాంక్షించారు. విగ్నేశ్వరుని దయతో ఎలాంటి విఘ్నాలు రాకుండా నిర్విఘ్నంగా అన్ని కార్యాలు నెరవేరాలని ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క ఇంటిలో మట్టి గణపతి ప్రతిమ ను పూజించాలన్నారు. మట్టి గణపతి పూజించడం ఎంతో శ్రేష్టమని " మట్టి గణపతే మహా గణపతి " అని చెప్పారు. పర్యావరణాన్ని పరిరక్షణ తో దేవుణ్ణి పూజించాలని పిలుపునిచ్చారు.

## టీపీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బక్కన్న గారి లింగం గౌడ్



రామాయంపేట మేజర్ న్యూస్ : బీసీ వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ అధ్యక్షునిగా నియమించినందుకు నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బక్కనగారి లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన మహేష్ కుమార్ గౌడ్, కు టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం బిసి వర్గానికి గర్వించదగ్గ విషయం అన్నారు. టీపీసీసీ అధ్యక్షుని పదవి కేటాయించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క,జిల్లా మంత్రి దామోదర్ రాజనరసింహ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, హనుమంతరావు,లకు నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షానకృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## స్కూల్ పిల్లలకు ఎల్ఈడి టీవీ అందించిన డాక్టర్ మోహన్ నాయక్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని జెడ్ చెర్వు తాండ గ్రామంలోని అంగన్వాడి స్కూల్ కి గురువారం గ్రామస్తుడు ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ చేతుల మీదుగా ఎల్ఈడి టీవీ అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సునీత మాట్లాడుతూ అంగన్వాడి పిల్లల భవిష్యత్తు కొరకు ఎల్ఈడి టీవీని బహుకరించిన డాక్టర్ మోహన్ నాయక్ ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ ఆర్థిక సహాయాలు అందజేస్తున్న మోహన్ నాయక్ గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ రాజు, ధనరాజ్, అంగన్వాడీ ఆయమ్మ రజిత, రాజు,కుమార్, మహి, మహేందర్, ఆకాష్, కిషోర్, గోపాల్, లుక్య, తదితరులు పాల్గొన్నారు.

## గత నాలుగు రోజులుగా అలుగు పారుతున్న మల్కా చెరువు



రామయంపేట మేజర్ న్యూస్ : గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చెరువులు కుంటలు నిండి అలుగు పారడంతో జరుగుతుంది ఈ నేపథ్యంలో నిజాంపేట మండల కేంద్రంలోని మల్కా చెరువు నాలుగు రోజుల నుండి అలుగు పారడంతో మత్తెడ చూసేందుకు చుట్టుముట్టు గ్రామాల ప్రజలు వచ్చి వీక్షించడం తో పర్యటక కేంద్రంగా మారింది. రెండు రోజులనుండి వర్షాలు కురవకపోవడంతో రైతులు వరి నాట్లు మొక్క జొన్నకు మందు వేసే పనులలో నిమగ్నమయ్యారు. ఈసారి పుష్కలంగా కాలం కావడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జోగిపేటలో పర్స్ చోరీ గంటలో రికవరీ

అందోల్ మేజర్ న్యూస్ : ఓ ప్రయాణికురాలు బస్సు కోసం ఎదురుచూస్తున్న మహిళ పర్సు చోరీ.... రికవరీ చేసిన సంఘటన శుక్రవారం జోగిపేటలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు జోగిపేట ఎస్సై పాండు తెలిపిన కథనం ప్రకారం జోగిపేట పట్టణ శివారులోని అన్నసాగర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మంతూర్ గ్రామానికి చెందిన ఒ మహిళ దర్శనం చేసుకుని జోగిపేట బస్టాండ్ లో బస్సు కోసం వేచి చూస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు సదురు మహిళ దగ్గర ఉన్న పర్సును దొంగలించారు. వెంటనే మహిళ జోగిపేట పోలీసులను ఆశ్రయించగా, తక్షణమే సిసి ఫుటేజ్ లో ఆధారంగా గంటలోపు నిందితులను గుర్తించినట్లు ఎస్సై పాండు తెలిపారు. వీరు మాసన్ పల్లి గ్రామానికి చెందిన వడ్డే దుర్గమ్మ, వడ్డే మారుతి లను అదుపులోకి తీసుకొని విచారించి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏఈ యాసిన్ అలీ

రేగోడు సూర్య-మేజర్ న్యూస్: వినాయక మండపాల వద్ద అనుమతిలేనిదే విద్యుత్ కనెక్షన్స్ తీసుకోరాదని రేగోడు మండల ఏఈ యాసిన్ అలీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. మండలంలో గణేష్ పండగను పురస్కరించుకొని మండపాల వద్ద విద్యుత్ కొరకు ప్రతినిధులు పోలీస్ పర్మిషన్ లెటర్ మరియు జాయింట్ లేని సర్వీస్ వైర్ తీసుకువచ్చి సంబందిత గ్రామ లైన్మెన్ కి ఇచ్చినట్లయితే వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇస్తారని ఏఈ తెలిపారు. గణేష్ పండగకు ఏవిధమైన విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మా సిబ్బంది. సహకరిస్తారన్నారు. ఇంకా ఏమైన సమస్యలకై, సలహాలు సూచనలకొరకు మా దృష్టికి తీసుకురాగలరని ఏఈ పేర్కొన్నారు.

## ఏ.ఐ రంగం భవిష్యత్తుకు పునాది

రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:ఏ.ఐ రంగం భవిష్యత్తుకు పునాది అని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ మహానగరంలోని హెచ్ఐసిసి'లో నిర్వహించిన ఆల్ గ్లోబల్ సమ్మి ట్ 2024'లో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తో కలిసి రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో వివిధ ఇండస్ట్రీ డెలిగేట్స్ రూపొందించిన ఏ.ఐ ఆవిష్కరణలను పరిశీలించారు.ఇండస్ట్రీస్ డెలిగేట్స్ ఆవిష్కరణలపై వివరించారు. రానున్న కాలంలో ఏఐ దే అగ్రస్థానం అన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు ఆర్.కె నాయుడు , పలు పరిశ్రమల డెలిగేట్స్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై కిష్టయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన స్థానిక ఎస్సై కిష్టయ్య మండల పరిధిలోని సిరూర్ గ్రామ బ్రిడ్జి వద్ద శుక్రవారం నాడు స్థానిక ఎస్సై మరియు సిబ్బంది వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు అనంతరం ఎస్సై కిష్టయ్య మాట్లాడుతూ వాహనదారులకు లైసెన్సు ఇన్సూరెన్స్ సరియైన ఆధారాలు ఉండాలని ఎస్సై పేర్కొన్నాడు తదుపరి సరియైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు రోడ్డు రవాణా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై కిష్టయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు